శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కోనలో రథసప్తమి సందర్భంగా సప్తవాహనాలపై నృసింహ స్వామి



**పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి5ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో రథసప్తమి పర్వదినం సందర్భంగా ఫిబ్రవరి 16వ తేది శుక్రవారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి సప్తవాహనాలపై సేవలు నిర్వహించనున్నారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున 4 గంటలకు స్వామి వారి మూలమూర్తికి అభిషేకం,5 గంటలకు అంజనేయ స్వామి వారి ఆలయం నందు ప్రత్యేక పూలాంగి సేవ, ఉదయం 6 గంటలకు స్వామి వారికి సూర్యప్రభ వాహన సేవ,ఉదయం 8 గంటలకు శేషవాహన సేవ, ఉదయం 10 గంటలకు సింహవాహన సేవ, మద్యాహ్నం 12 గంటలకు స్వామి వారికి అత్యంత్ర ప్రీతి ఐన స్వర్ణ గరుడ వాహన సేవ నిర్వహించనున్నారు.మద్యాహ్నం 2 గంటలకు స్వామి వారి పుష్కరిణిలో స్వామి వారితో పాటు, స్వామి వారి చక్రతళ్వార్‌కు చక్రస్నానం, సాయంత్రం 4 గంటలకు బంగారు హనుమంత వాహన సేవ, సాయంత్రం 6 గంటలకు ఆశ్వ వాహన సేవ, రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనసేవలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. స్వామి వారికి ఒకే రోజు అన్ని వాహన సేవలు చేస్తున్న దృష్యా భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామి వారి వాహన సేవలను తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.అలాగే ఫిబ్రవరి 19వ తేది సోమవారం మాఘ శుద్ద ధశమి వార్షికోత్సవం సందర్భంగా గోనుపల్లిలోని గోల్లబోయిన స్వామి దేవస్థానం వద్ద గోపూజ,స్వామి వారికి అభిషేకం,విశేష పూజలు,మద్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నారు.ఫిబ్రవరి నెల 24వ తేది శనివారం మాఘ పూర్ణిమ సందర్బంగా స్వామి,అమ్మవార్లకు పలు రకాలైన పుష్పాలతో పుష్పయాగం నిర్వహించనున్నారు.

## సేంద్రియ కూరగాయల విక్రయం



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి5,ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టరేట్లో ప్రతి సోమవారం సేంద్రియ కూరగాయలను విక్రయించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి తెలిపారు.సోమవారం కలెక్టరేట్లో సేంద్రియ కూరగాయల స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్లో సోమవారం జరుగుతున్న స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు వస్తుంటారని,వీరందరికీ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన నాణ్యమైన కూరగాయలను విక్రయించాలనే ఉద్దేశంతో జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.ఎటువంటి రసాయనిక మందులు లేకుండా సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను ప్రతి సోమవారం విక్రయించడం ద్వారా ప్రజల్లో వ్యవసాయంపై అవగాహన కలుగుతుందన్నారు.పొదుపు సంఘాల్లోని మహిళలు ఈ వ్యాపారాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు.ప్రతిఒక్కరూ ప్రతి సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సేంద్రియ కూరగాయలను కొనుగోలు చేయాలని,మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించే వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు.

## వీపీఆర్‌కు అరుదైన గౌరవం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రాజ్యసభలో అరుదైన గౌరవం దక్కింది. రాజ్యసభ చైర్మన్ కుర్చీలో ప్యానల్ వైస్ చైర్మన్‌గా సభను నడిపించారు. సభలో వైస్ చైర్మన్ హోదాలో ఉప రాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్ కర్ స్థానంలో కూర్చొని సభను సజావుగా నడిపారు. ఆయన రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నాటి నుండి నేటి వరకు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా రాజ్యసభ చైర్మన్ జగదీష్ ధన్ కర్ ప్యానెల్ వైస్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ఆయన చైర్మన్ స్థానంలో సభను సమర్ధవంతంగా కొనసాగించారు.

## వృద్ధ దంపతులపై వలంటీర్ కత్తితో దాడి



**కోవూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** వృద్ధ దంపతులపై ఓ వలంటీర్ తాగిన మైకంలో కత్తితో దాడి చేయబోయిన సంఘటన కోవూరు మండలం వేగూరు పంచాయతీ వేగూరు కండ్రిగ గ్రామ సచివాలయ పరిధిఓ చోటుచేసుకుంది. వేగూరు కండ్రిగ గ్రామానికి చెందిన కె. రమణయ్య-రమణమ్మ దంపతులు నిద్రిసేఉ్తన్న సమయంలో అదే ప్రాంతానికి చెందిన వలంటీర్ కె. హరీష్ దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడి తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేయబోయాడు. దీంతో తప్పించుకున్న ఇరువురు భయంతో ఇంటి బయటకు పరుగులు తీశారు. ఈ సందర్భంగా స్వల్ప గాయాలైన వీరిరువురు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని వలంటీర్‌పై కోవూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన ఆ ప్రాంతంలో సంచలనం కలిగించింది.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని పూర్తిచేస్తా



**నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి రాగానే మొదట నగరంలోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని పూర్తిచేసి, దోమలులేని లేకుండా చేస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. సోమవారం నగరంలోని 16వ డివిజను పరిధిలో ఉన్న సాయిబాబా గుడి, చిల్డ్రన్స్‌పార్కు ప్రాంతాల్లో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలే నివసిస్తున్న ప్రాంతాల్లో పర్యటించి వారి సమస్యలపై అవగాహన చేసుకోవడం జరిగిందన్నాడు. నగరంలో వ్యాపారస్తులు చాలాబాధలు పడుతున్నారన్నాడు. 2014 నుండి 2019వరకు వ్యాపారస్తులందరూ ఎంతో స్వేచ్ఛగా ప్రశాంతమైన వాతావరణంలో వ్యాపారాలు చేసుకునేవారన్నాడు. ఈ ప్రభుత్వంలో ఏపనిచేయాలన్నా నాయకుల వద్ద అనుమతులు తీసుకోవాల్సి రావడం బాధాకరమన్నాడు. నగరాన్ని స్మార్ట్‌సిటీగా అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నాడు. ఎన్నికల కోడ్ రావడంతో ఆపనులు ఆగిపోయాయన్నాడు. ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే దోమలు లేకుండా ఉండాలని, అవి ఉండకుండా చేయాలనే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేస్తున్నానని, అయితే దానికి సంబంధించిన 10శాతం పనులను కూడా ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం పూర్తిచేయలేదని నారాయణ ఆరోపించాడు. టీడీపీ అధికారంలోకి రాగానే దోమలులేని నగరంగా, ప్రజలకు సుపరిపాలనను అందిస్తానని ఆయన హామీఇచ్చాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్ళపాక అనూరాధ, మామిడాల మధు, పెనుబర్తి సాయిరాం, మస్తానయ్య, మురళిమోహన్, ఆనంద్, రాజు, రాజేంద్రసింగ్:, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన జడ్పీ సీఈఓ



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి5,ప్రభాతవార్త** నూతన జిల్లా పరిషత్ కార్యాలయం నూతన సీఈఓగా కన్నమానాయుడు బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ నుండి ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు జిల్లా పరిషత్ సీఈఓ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు.

## జిల్లాలో 10 పోలింగ్ కేంద్రాల మార్పునకు ప్రతిపాదన



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి5,ప్రభాతవార్త** ఓటర్ల సౌకర్యార్థం జిల్లాలో 10పోలింగ్ కేంద్రాలను మార్పు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ శిధిలమైన భవనాల్లో ఉన్న ఆత్మకూరు నియోజకవర్గంలోని రెండు పోలింగ్ కేంద్రాలు,కోవూరు నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రం,నెల్లూరు రూరల్‌లోని రెండు పోలింగ్ కేంద్రాలు,సర్వేపల్లి నియోజకవర్గంలో మూడు పోలింగ్ కేంద్రాలు,ఉదయగిరి నియోజకవర్గంలో రెండు పోలింగ్ కేంద్రాలు,మొత్తం 10పోలింగ్ కేంద్రాలను గుర్తించి అన్ని వసతులు గల సమీపంలోని ప్రభుత్వ భవనాల్లోకి మార్పు చేసేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు.ఇందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అంగీకారం తెలిపారు.

అలాగే ఆత్మకూరు నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రానికి పేరు మార్చేందుకు ప్రతిపాదించినట్లు చెప్పారు.భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కేంద్రాల మార్పుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.కొన్ని రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను నియామకం చేశారని,మిగిలిన వారు కూడా పూర్తిస్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలన్నారు.రాజకీయ పార్టీల ప్రతివారం సమావేశం నిర్వహిస్తున్నామని వారు కోరిన ప్రకారం ప్రతి సమాచారం అందిస్తున్నామన్నారు.పెంగింగ్‌లో ఉన్న ఫామ్ 6,7,8దరఖాస్తులు త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.అన్ని నియోజకవర్గాల్లో ఈఆర్వోలు,ఎన్నికల సిబ్బంది,అందుబాటులో ఉండి ధరఖాస్తులు పరిష్కరించినట్లు చెప్పారు.ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న,ట్రైనీ కలెక్టర్‌సంజనసింహ,వైసీపీ నుండి మురళీధర్ రెడ్డి,సురేంద్రబాబు,టిడిపి నుండి రసూల్, జలదంకి సుధాకర్,శివకుమార్,బిజెపి నుండి శ్రీనివాసులు,కాంగ్రెస్ నుండి బాలసుధాకర్,బీఎస్పీ నుండి శ్రీరామ్ పాల్గొన్నారు.

## సఖి ఒన్ స్టాప్ సెంటర్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే.వాణి ఆధ్వర్యంలో సోమవారం సఖి ఒన్ స్టాప్ సెంటర్ నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మహిళలపై అత్యాచారంలో గురి అయిన వారికి వైద్య న్యాయ మానసికపరమైన వారికి కౌన్సెలింగ్ ఇచ్చుటకు ఏర్పాటు అయింది. వన్ స్టాప్ సెంటర్ అని అలాగే 18 సంవత్సరాల లోపు ఆడ పిల్లలకు జరుగు అరాచకాలు కుల తరగతి మత విచక్షణ లైంగిక వేదింపులు, వివాహితులపై జరిగే వేదింపులు, బాలల యొక్క రక్షణ కొరకు ఏర్పాటు చేయడమైంది. గృహహింస చట్టం కింద సంబంధిత బాధితులకు డీవీ యాక్ట్ కౌన్సిలర్స్ ద్వారా ఉచిత కౌన్సిలింగ్ నిర్వహించబడుచున్నది. అలాగే మీకు గాని ఎవరికైనా సమస్యలు ఉంటే మా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదిస్తే మేము తగిన సూచనలు, సలహాలు అందజేస్తామని అలాగే మీ కేసులకు సంబంధించిన లాయర్ అవసరమైతే మా లోక్ అదాలత్ ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒన్ స్టాప్ సెంటర్ ఏఓ ఎస్‌కే షహనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 34వ డివిజన్ పర్యటనలో మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి5,ప్రభావార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 34వ డివిజన్‌లో నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ కార్పొరేటర్ ఫమీదతో కలిసి అభివృద్ధి పనులు,పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో అభివృద్ధి పనులు అన్ని డివిజన్లో శరవేగంగా పూర్తి అవుతున్నాయని,ప్రజలు ఎక్కడ రోడ్ కావాలి,డ్రైన్ కావాలి అని వినతులు వచ్చిన వెంటనే మంజూరు చేసి పనులు ప్రారంభిస్తున్నామన్నారు.అదేవిధంగా పారిశుధ్య నిర్వహణ,దోమల నివారణ చర్యలు,విద్యుత్ దీపాలు అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు.మరింతగా నగర సుందరీకరణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు.రాబోయే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వాన్ని,రూరల్ అభ్యర్థి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రియాజ్, శానిటేషన్, ఇంజనీరింగ్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే చేస్తున్న దారుణ అరాచకాలే నన్ను గెలిపిస్తాయి



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేస్తున్న దారుణ అరాచకాల వల్లే తనను మంచి మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. టిడిపి పార్టీ అధ్యక్షులు అచ్చెయ్యనాయుడు టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కావ్య కృష్ణారెడ్డిని నియమిస్తూ ప్రకటించారు. దీంతో ఆదివారం రాత్రి నుంచి కావలి ముసునూరులోని కావ్య కృష్ణారెడ్డి నివాసం టిడిపి నేతలతో, అభిమానులతో కిక్కిరిసిపోయింది. గజమాలలతో, దుశ్సాలువాలు, పూలమాలలతో, పూలబొకెలతో ఆయనను ముంచెత్తి అభినందనలు తెలిపారు. బాణాసంచా శబ్దాల హోరులో జనం ఆ ప్రాంతంలో సందడి చేశారు. అనంతరం సోమవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కావలి పట్టణ మున్సిపాల్టీ పరిధిలో బిట్ 1, బిట్ 2లలో దాదాపు 133 ఎకరాలలో కాలువలు, స్మశాన వాటికలు, చెరువులు, ప్రభుత్వం స్థలాల్ని ఆక్రమించి అక్రమ లేఅవుట్లు వేసి 600 కోట్ల రూపాయల మేరకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అనుచరులు దోపిడీ చేశారన్నారు. ప్రభుత్వ ఆదాయానికి తీవ్రంగా గండిపడిందన్నారు. డబ్బు, కమీషన్లే ధ్యేయంగా పెట్టుకుని ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి సహజ సంపదను దోపిడీ చేసి అరాచకాలు సృష్టిస్తున్నారని కావ్య తీవ్ర స్థాయిలో ఆరోపణాస్త్రాలు సంధిస్తూ దుయ్యబట్టారు. ఎమ్మెల్యే అనుచరులుగా చెలామణి అవుతున్న వైసిపి నేతలు జనిగర్ల మహేంద్ర యాదవ్, మన్నెమాల సుకుమార్‌రెడ్డి, ఈతముక్కల బాలమురళిరెడ్డి, చందురెడ్డి, కాటా శ్రీనివాసులురెడ్డిలు అక్రమ లేఅవుట్లు వేసి కాలువలు, స్మశాన వాటికలు, చెరువులు, గుంటలు, ప్రభుత్వ స్థలాల్ని ఆక్రమించి 600 కోట్ల రూపాయల మేరకు దోపిడీ చేశారన్నారు. ఈ దోపిడీ అంతా ఎమ్మెల్యే కన్నుసైగల్లో సాగుతోందన్నారు. వీరా పెద్ద మనుషులు అంటూ కావ్య సంబోదించారు. సాక్షాత్తు ఎమ్మెల్యే తన ఇంటి ముందు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారన్నారు. తాను ఎక్కడైనా ప్రభుత్వ స్థలాల్ని ఆక్రమించి వుంటే చూపించాలని సవాళ్లు విసిరారు. ముసునూరులో తనకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డిలు 50 ఎకరాల పైచిలుకు అమ్మారన్నారు. వారు ఎకరా 50 లక్షల పైచిలుకు కొని నాకు కోటి రూపాయల పైచిలుకు అమ్మారన్నారు. దీనికి ఎమ్మెల్యే మధ్యవర్తి చేశారన్నారు.దాని పక్కనే ప్రభుత్వానికి చెందిన స్థలం వుందన్నారు. దానికి పేదలకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందన్నారు. ఆ స్థలం నేనేదో ఆక్రమించినట్లు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అవినీతి అక్రమాలు బాగా పెరిగిపోయాయని ఆయనను ఓడించేందుకు కావలి నియోజకవర్గ ప్రజలు సంసిద్ధంగా వున్నారని హెచ్చరికలు చేశారు. కావలి నియోజకవర్గ టిడిపిలో ఎటువంటి విభేదాలు లేవన్నారు. అందరం సమిష్టిగా పనిచేసి ప్రతాప్‌రెడ్డిని ఓడించి భారీ మెజార్టీతో టిడిపి జెండాను ఎగురవేస్తామన్నారు. ఎమ్మెల్యే ఓడిపోవడం ఖాయమని ఆయన ఇంటికి నాలుగున్నర సంవత్సరాల పాటు తాళాలు వేసుకుని బెంగుళూరుకు పోకపోతే సగం గుండు గీయించుకుంటానని తెలిపారు. ఎమ్మెల్యేపైన లిక్కర్ కేసులు వున్నాయన్నారు. గత ఎన్నికలలో ఆయన తెచ్చిన చీప్ లిక్కర్ డంప్‌లు ఎక్కడ వున్నాయో తన దగ్గర ఆధారాలు వున్నాయన్నారు. చీప్ లిక్కర్ ధ్వంసం చేయకుండా భద్రంగా ఇంకా దాచిపెట్టి వున్నారన్నారు.

**కావలి ప్రజల ఆస్తిని దారాదత్తం చేసే అధికారం అధికారులకెక్కడిది...**

కావలి ఆర్డీవో, తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్, సబ్‌రిజిస్ట్రార్‌లు ఎమ్మెల్యే వత్తిడులకు లొంగిపోయి ఈ అధికారులు కావలి ప్రజల ఆస్తిని దారాదత్తం చేస్తున్నారని కావ్య కృష్ణారెడ్డి ఆరోపించారు. ఈ అధికారులు త్వరలో మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరికలు చేశారు. ఆక్రమణలు, అక్రమ రియల్ ఎస్టేట్‌ను ప్రోత్సహించింది ఈ అధికారులేనన్నారు. రానున్న తెలుగుదేశం పాలనలో తప్పు చేసిన అధికారులు శిక్ష అనుభవిస్తారని ఆయన హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి రాష్ట్ర నేత ఏగూరి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి మంచాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సత్వర పరిష్కారానికి చర్యలు



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి5,ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,జిల్లా రెవెన్యూ అధికారి కె.లవన్న,అసిస్టెంట్ కలెక్టర్ సంజనాసింహ,జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో చిరంజీవి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ప్రజల నుండి వచ్చిన అర్జీలను అధికారులకు ఇచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జగనన్నకు చెబుదాంలో వచ్చే అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలు పునరావృతం కాకుండా,అర్జీదారుడు తృప్తి చెందే విధంగా పరిష్కరించాలన్నారు.సమస్య పరిష్కారం కాకపోతే ఎందుకు పరిష్కారం కాలేదో అర్జీ దారులకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పిడిడిఆర్డిఏ సాంబశివారెడ్డి,జడ్పీసీఈవో కన్నమనాయుడు,డిపిఓ సుస్మిత,డిఎంహెచ్ఓ పెంచలయ్య,పిడిహౌసింగ్ నాగరాజు,డిఇఓ గంగాభవాని,పిడిఐసి డిఎస్‌హేనా సుజన్,మెప్మా పీడి రవీంద్ర,డిసిహెచ్ఎస్ డా.రమేష్‌నాథ్,జెడి అగ్రికల్చర్ సత్యవాణి,వివిధ శాఖలజిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వెలవెలబోతున్న కార్యాలయాలు

**మనుబోలు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఎన్నికలు ముంచుకొస్తుండటంతో ప్రభుత్వ కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల వద్ద జనం కనిపించడం లేదు. ఎప్పుడు సోమవారం గ్రీవెన్‌సెల్ కళకళలాడే కార్యాలయంలో వెలవెలబోయింది. ఎన్నికలు జరుగుతున్న నేపద్యంలో ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్‌ను బదిలీ చేశారు. ఇతని స్థానంలో చిరంజీవిని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు వచ్చాయి. ఈ నేపధ్యంలో మండల తహశీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్‌సెల్ జరగలేదు. సచివాలయాల్లో జనాలు తాకిడి అక్కడక్కడ కనిపిస్తుంది. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు అధికారులు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. కేవలం నోటీఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఇంకా వైకాపా, తెలుగుదేశం, జనసేన నాయకులు ఎన్నికల నోటిఫికేషన్ రాగానే ప్రచారానికి సిద్ధపడుతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోనే ఎలాంటి అనుమానం లేకుండా వైకాపా, టీడీపీ అభ్యర్థులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సోమిరెడ్డి ఖరారైన విషయం తెలిసిందే. దీంతో అభ్యర్థులు పాతవారే ఇప్పటికే సోషల్ మీడియాలో ఇద్దరి మధ్య నువ్వా నేనా అంటూ రసవత్తరంగా రాజకీయ విమర్శలు జరుగుతున్న సంగతి గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వడంతో సోషల్ మీడియా వేదికగా ఇద్దరి మధ్య రాజకీయం వేడెక్కుతుంది. రాష్ట్రంలో సర్వేపల్లి నియోజకవర్గం ప్రతిష్ఠాత్మకంగా కనిపిస్తుంది.

## టీడీగూడూరు తహశీల్దార్‌గా మాధవరెడ్డి

**తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండల తహశీల్దార్‌గా కొలగట్ల మాధవరెడ్డి నియమితులయ్యారు. రానున్న ఎన్నికలను పురస్కరించుకొని ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ లావణ్య ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. లావణ్య స్థానంలో కావలి మండల తహశీల్దార్ మాధవరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మాధవరెడ్డి సోమవారం అధికార బాధ్యతలు స్వీకరించారు.



## బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్



**వింజమూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** వింజమూరు మండల తహసిల్దార్‌గా ఎం.వి.కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రకాశం జిల్లా పెద్ద ఆరవీడు తహసిల్దార్‌గా కృష్ణారెడ్డి బాధ్యతలు నిర్వహిస్తూ సార్వత్రిక ఎన్నికల్లో వింజమూరు మండల తహసిల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా తహసిల్దార్ కార్యాలయ సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. అనంతరం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రెవెన్యూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీదారులు నేరుగా వచ్చి తనను కలవాలన్నారు. ఎన్నికల నిర్వహణ బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తానని, సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ శిరాజ్, సూపర్నెంట్ సుధాకర్, సర్వేయర్ ఖాదర్‌హుసేన్, విఆర్ఓలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్ నిర్మాణ పనులను ఆపాలి - ఎస్ఐ కోటిరెడ్డి



**వింజమూరు ,ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ పరిధిలోని మాధవనగర్ లో నిర్మిస్తున్న వాటర్‌ప్లాంట్ భవన నిర్మాణ పనులను లాఅండ్‌ఆర్డర్ సమస్య ఉన్నందున నిలిపివేయాలని స్థానిక ఎస్ఐ కోటిరెడ్డి నిర్వాహకులకు తెలిపారు. మాధవనగర్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో నీడ స్వచ్ఛందసంస్థకు ప్రభుత్వం 2సెంట్లు స్థలాన్ని మంజూరు చేసింది. ఈస్థలంలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీ కాలనీవాసులు వింజమూరులోని వైసిపి నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డిని విరాళం కోరగా సుబ్బారెడ్డి తన సొంత నిధులను గ్రామస్తులకు అందించి వాటర్‌ప్లాంట్ గదిని నిర్మించుకోవాలన్నారు. దాంతో గ్రామస్తులు గది నిర్మాణపనులను ప్రారంభించారు. ఈక్రమంలో వింజమూరు ఎస్ఐ తన సిబ్బందితో కలసి గ్రామానికి వెళ్ళి గ్రామస్తులతో నిర్మాణ పనులను ఆపాలన్నారు. ఈసందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ మాధవనగర్‌లో సుమారు 200కుటుంబాలు ఎస్సీ,ఎస్టీలు నివసిస్తున్నారని , ఈప్రాంతంలో ఫ్లోరిన్ సమస్య అధికంగా ఉండడంతో శుద్ధిజలాల కొరకు వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని గ్రామస్తులు భావించి వింజమూరు నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డిని కోరామని సుబ్బారెడ్డి స్పందించి తన సొంత నిధులు అందజేస్తే కొంతమంది అధికారపార్టీ నేతలు కేవలం దళిత, గిరిజనులు శుద్ధి జలాలు తాగరాదనే ఉద్దేశంతోనే వాటర్‌ప్లాంట్ నిర్మాణపనులు నిలిపివేయాలని పోలీసులతో వత్తిడిచేయించడం సబబు కాదన్నారు. త్వరలోనే దళితసంఘ నేతలతో సమావేశమై కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

## అల్లూరు తహశీల్దార్‌గా దుర్గేశ్వరరావు

**అల్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాత వార్త :** అల్లూరు నూతన తహశీల్దార్‌గా యం.దుర్గేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కలెక్టరేట్‌లో పనిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా తహశీల్దార్ల బదిలీలలో భాగంగా అల్లూరు తహశీల్దార్‌గా దుర్గేశ్వరరావును నియమించారు. ఆయ నను రెవెన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు.



# సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధిని ఓర్వలేకే టిడిపి తప్పుడు ప్రచారం



**ముత్తుకూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓర్వలేకే టిడిపి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైసీపీ మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల వైసీపీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రిపై తప్పుడు ప్రచారాలు చేసి బురదచల్లాలని సోమిరెడ్డి చూస్తున్నారని, దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. అనంతరం మాజీ జడ్పీటీసీ నెల్లూరు శివప్రసాద్‌మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముడుపులు తీసుకోవడం తెలుసు తప్ప ఏరోజూ నియోజకవర్గ ప్రజలకు ఆయన ఒలగబెట్టింది ఏమిలేదన్నారు. మంత్రిపై ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు తిప్పికొడుతున్నారన్నారు. 2024లో వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చేసిన తప్పులకు రాజకీయ సన్యాసం తీసుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పీటీసీ బందెల వెంకట సుబ్బయ్య, కాకుటూరు లక్ష్మణ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జావీదు తదితరులు పాల్గొన్నారు.

# భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపించాలి

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** కావలి డివిజన్‌లో భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ జరిపించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. కలెక్టర్ ఆర్‌డిఓ విచారణ చేయాలని ఈ మేరకు ఆదేశించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణసమితి జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ కావలి డివిజన్లో అనేక మండలాల్లో వందల ఎకరాలల్లో గ్రావెల్ ఎత్తి అమ్ముకుంటున్నారని తెలిపారు. జాతీయ రహదారి పక్కన ఉన్న రుద్రకోట గ్రామంలో గోపి అనే వ్యక్తి 21ఎకరాలు రెవెన్యూ అధికారుల దారాదత్తం చేసారని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. 600సర్వేనెంబర్‌లో పలుసు గోపి 4.75ఎకరాలు, 599/2 లో పుట్టా సునీతకు 4.65సెంట్లు, పులుసు ప్రకాశం, పులుసు రాజేశ్వరి మొత్తం కుటుంబసభ్యులకు 21ఎకరాలు జాతీయ రహదారిపక్కన ఉన్న భూములు ద్వారా దారాదత్తం చేసారని తెలిపారు. గోపి అనేవ్యక్తి స్వాతంత్ర సమరయోధుడు కాదు, అతనికి ఎలాంటి అర్హత లేదని తెలిపారు. అలాంటి వారికి కోట్ల రూపాయల ఆస్థిని దారాదత్తం చేస్తారని తెలియజేశారు. అలాగే ఇటీవల కౌరుగుంట గ్రామంలో వైసీపీ నాయకులు ప్రకాశం జిల్లాకు సంబంధించిన మాజీమిలటరీ అధికారులకు ఒక్కొక్కరికీ 312, 313 సర్వేనెంబర్‌లో మొత్తం ముగ్గురు కాగా ఒక్కొక్కరికి 3.75సెంట్లు భూమి దారాదత్తంగా చేసారు. 15రోజుల క్రితం ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. అములూరులో 400కోట్ల రూపాయల భూకుంభకోణం చేసారని భూకుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. బోగోలు మండలం తిప్పసెంటర్‌లో అనేక రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువు భూములు కబ్జా చేసి భాగ్యనగరాలు కట్టిస్తున్నారని తెలిపారు. కాబట్టి భూకుంభకోణాలపై విచారణ జరిపి పేదవారికి భూములు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు బాబు, వల్లెపు రమణ, ప్రభాకర్, ఇమ్మానుయిల్, విజయరత్నం, నోరుబోయిన లక్ష్మీనర్సు , జరుగుమల్లి

## ఎంపిడిఒని కలిసిన అధికారులు



సీతారామపురం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త సీతారామపురం నూతన ఎంపిడిఒగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్. అబ్దుల్‌క లాం ఆజాద్‌ను సోమవారం పంచాయితీ రాజ్ ఇన్‌చార్జి ఏఇ బాలినేని ప్రవీణ్‌కుమార్ స్థానిక ఎంపిడిఒ కా ర్యాలయంలో ఆయనను సన్మానిం చా రు. అనంతరం మండలంలో పంచాయితీరాజ్ శాఖ ఆద్వర్యంలో జరుగు తున్న పలు రకాల పను లపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి భార్గవి, ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది తదితరులున్నారు.

## నెల్లూరు వీఆర్ లా కాలేజ్ ఉపాధ్యక్షుడిగా కోవూరు వాసి

**కోవూరు, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** నెల్లూరులో ఉన్న వీఆర్ లా కళాశాల స్టూడెంట్ యూనియన్ ఉపాధ్యక్షుడిగా కోవూరుకు చెందిన బొమ్మిశెట్టి సుకుమార్ సోమవారం ఎంపికయ్యారు. ఈ మేరకు సుకుమార్‌ను సుప్రీంకోర్టు న్యాయవాది పూసల రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. వీఆర్ లా కళాశాల ఎంతో మంది న్యాయవాదులను తయారు చేసింది. ఈ సందర్భంగా సుకుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా తీర్చలేని సమస్యలను కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా తనవంతు కృషి చేస్తానన్నారు.



## రాపూరు తహశిల్దార్‌గా పి. వెంకటస్వామి భాధ్యతలు స్వీకరణ

**రాపూరు, ఫిబ్రవరి5 ప్రభాతవార్త** రాపూరు మండల నూతన తహశిల్దార్‌గా పి. వెంకటస్వామి సోమవారం భాధ్యతలు స్వీకరించారు. కేంద్రఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల దృష్ట్యా జరిగిన బదిలీలలో బాగంగా ఈయన గుంటూరు జిల్లా నుండిరాపూరుకు బదిలీ అయ్యారు. మండలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాఖాపరంగా అన్ని చర్యలు చెప్పట్టడంతోపాటు, ఎన్నికల విధులలో బాగంగా పోలింగ్ కేంద్రాలు పరిశీలించడం చేయడం జరుగుతుందని తెలిపారు. తహశిల్దార్‌గా భాధ్యతలు స్వీకరించిన వెంకటస్వామిని డిప్యూటీ తహశిల్దార్ సురేఖ, ఆర్ఐ సతీష్, మండల సర్వేయర్, సీనియర్ సహాయకుడు హరిబాబు, పలువురు విఆర్‌ఓలు, విఆర్ఎలు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు.



# ఉదయగిరి నూతన తహశీల్దార్‌గా నెహ్రూబాబు

**ఉదయగిరి, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల నూతన తహశీల్దార్‌గా నెహ్రూబాబు బాధ్యతలు స్వీకరించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగంగా గుంటూరు జిల్లా నుండి నెల్లూరు జిల్లా ఉదయగిరికి ఆయనను నీయమించారు. నూతన బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ నెహ్రూబాబును వైసీపీ మడల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఉదయగిరి మండల సమస్యలను సిబ్బందితో కలిసి పనిచేస్తూ సమన్వయంతో ముందుకెళ్తామని అవినీతికి తావులేకుండా నిజాయితీగా కార్యాలయానికి వచ్చే ప్రతి రైతు సమస్యలను తీరుస్తామని ఆయన తెలిపారు. విశ్రాంత ఉద్యోగి అశోక్‌బాబు,



# అల్లూరు రామూర్తి ఆసుపత్రి సెంటర్‌లో పేరుకున్న చెత్త

**అల్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని అల్లూరు రామూర్తి ఆసుపత్రి సెంటర్ నందు పెద్ద ఎత్తున చెత్త పేరుకుపోవడంతో పాదాచారులకు, వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఆ ప్రాంతంలో విద్యుత్ కార్యాలయం, మాజీ శాసనసభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి నివాసానికి పెద్ద సంఖ్యలో ప్రజలు విచ్చేస్తుండటంతో పేరుకుపోయిన చెత్తను చూసి నగర పంచాయతీ సిబ్బంది పనితీరుపై మండిపడుతున్నారు. అసలు పనులు చేస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు.



## పెనుబల్లిలో పారిశుద్ధ్యం పనులకు శ్రీకారం

**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి గ్రామంలో సర్పంచ్ ఓడా పెంచలయ్య నేతృత్వంలో పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని సైడు డ్రైన్‌లు పూడిక తీయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెంచలయ్య మాట్లాడుతు ప్రజలు వ్యక్తిగత పారిశుద్ధ్యంతోపాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అన్నారు.



# ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో టెక్‌ఫెస్ట్

**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కావలి పట్టణం ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం టెక్‌ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రూపు విద్యార్థులు పాల్గొని వారు ప్రాజెక్ట్స్‌ను ప్రదర్శించారు. రకరకాల ప్రాజెక్ట్స్‌తో పాటు నాన్‌టెక్నికల్ ఈవెంట్స్ కూడా జరిగాయి. ఈ టెక్‌ఫెస్ట్‌లో వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు పాల్గొని తిలకించారు. కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ప్రిన్సిపాల్ ఉమ, డిగ్రీ కళాశాల నిర్వాహకురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.



## బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్



**బిట్రగుంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బోగోలు మండల నూతన తహశీల్దార్‌గా యం.క్షమారాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకుని జరిగిన బదిలీలలో భాగంగా గుంటూరు జిల్లా పెద్దకూరపాడు మండలం నుండి బోగోలుకు బదిలీ అయి వచ్చారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే మండల విఆర్వోలతో, రెవెన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. పాలనాపరంగా పలు సూచనలు వారికి ఇచ్చారు. గ్రామ సచివాలయాలలో జగనన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఆమె ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సియం జగనన్న నాయీ బ్రాహ్మణులకు, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం హర్షణీయం



**కావలి రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం హర్షణీయమని కావలి పట్టణ నాయీ బ్రాహ్మణనాయకులు తాళ్ళపాళెం సత్యనారాయణ తెలిపారు. కావలి పట్టణం సంకులవారితోటలో సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్బంగా తాళ్ళపాళెం సత్యనారాయణ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కావలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు మరోసారి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ నాయకులు మర్రిగుంట వెంకటేశ్వర్లు, కనియంపాటి వేణు, చింతలదేవి మాలి, సుబ్బరాజు, మహేంద్ర, గోవిందు, బాబు,మహేష్, తాళ్ళపాళెం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కాకాణి గెలుపునకు నాంది



**వెంకటాచలం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** నెల్లూరు కోర్టులో గల్లంతైన కేసులో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డికి కేంద్ర దర్యాప్తు సంస్త (సీబిఐ)క్లీన్ చిట్ రావడం కాకాణి గోవర్దన్‌రెడ్డి గెలుపుకను నాంది పలికిందిని జిల్లా వైసిపి ఉపాధ్యాక్షులు మండల వెంకటశేషయ్య పేర్కొన్నారు.వెంకటాచలంలోని వైసిపి కార్యలయంలో సోమవారం విలేకర్లు సమావేశము ఏర్పాటు చేసి మాట్లాడారు.స్వార్ద ప్రయోజనాలను లేని అబండాలను నిప్పులాంటి నాయకుడు కాకాణికి అంటించాలని చూసిన టిడిపి నాయకులు చెంపపెట్టుగా మారిందన్నారు.నాలుగు వందల పేజీలు ఇచ్చిన చార్జీసీట్‌లో ఎక్కడ కాకాణి గోవర్దన్‌రెడ్డి పాత్ర లేదని కేంద్ర దర్యాప్తు సంస్త తెల్చడం జరిగిందన్నారు. సిబిఐ సంస్త నెల్లూరుకు రావడంతో కాకాణిపై అనేక పిర్యాదులు చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ ఏమి సమాదనం చెప్పుతారని ప్రశ్నంచారు.మాట్లడే ముందు అలోచించి మాట్లాడాలి,కోర్టులో కేసుకి మా నాయకుడుకి ఎలాంటి సంబంధం లేదని న్యాయస్దానం తెల్పడంతో వైసిపి కార్యయలయంలో నాయకులు కార్యకర్తలు బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈకార్యక్రములో ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి,మండల కన్వీనర్ మోహన్‌నాయడు,కనుపూరు సర్పంచ్ నాటకం శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేట తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రవికుమార్



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండల తహసిల్దార్‌గా కె.రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్క డ విధులు నిర్వహిస్తున్న లక్ష్మీనర్సింహం ఎన్ని కల బదిలీల్లో పల్నాడు జిల్లాకు వెళ్ళడంతో గుంటూరు జిల్లా నుండి రవికుమార్ ఎన్నికల బదిలీల్లో ఏఎస్‌పేటకు నియమితులయ్యారు. నూతన తహసిల్దార్ ను రెవెన్యూ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి అభినందించారు. బాధ్య తలు స్వీకరించిన అనంతరం ఆయన స్థానికం గా ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ దర్గాను దర్శించుకున్నారు. నూతన తహసిల్దార్‌ను దర్గా ఇఒ షేక్ మహ్మద్‌హుసేన్ ప్రత్యేక దర్శనం చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ మండల ప్రజలకు రెవెన్యూపరంగా ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ రవితేజ , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓట్ ఫర్ ఒపిఎస్ గోడపత్రిక ఆవిష్కరణ

**అనుమసముద్రంపేట ,ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోపే సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తానని చెప్పి మాట తప్పారని రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే ఉద్యోగస్తులకు ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ను పునరుద్ధరిస్తామి హామీ ఇచ్చి మానిఫెస్టో లో చేర్చిన వారికే మా ఓటు అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపు మేరకు ఓట్ ఫర్ ఒపిఎస్ గోడపత్రికలను ఏఎస్‌పేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ మల్లిఖార్జునరావ్, మండల అధ్యక్షులు కె.వి.వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఖాజా రహమతుల్లా, గౌరవ అధ్యక్షులు జిలానీపాషా, యుటిఎఫ్ సీనియర్‌కార్యకర్తలు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం



**మర్రిపాడు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోస ం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సిఐటియు మర్రిపాడు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య ఆధ్వర్యంలో ఎంఇఒ, ఎంపిడిఒ, తహసిల్దార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా ఆయన మా ట్లాడుతూ భోజన కార్మికులకు మెనూచార్జీలు పెంచాలని, గ్యాస్ ప్రభుత్వమే అందజేయాలని, పనిభద్రత కల్పించాలని, పినికి తగిన వేతనం ఇవ్వాలని నెలనెలా బిల్లులు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మిడ్డేమీల్స్ మండల కమిటీ అధ్యక్షురాలు రాములమ్మ, కార్యదర్శి జమీల, మల్లీశ్వరి, వాణి, సరస్వతి, రమణమ్మ, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే సిబిఆర్‌ను సోమశిల జలాలతో నింపి పైర్లను కాపాడండి



**జలదంకి,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** తీవ్ర సాగునీటి ఎద్దడితో జలదంకి మండల రైతాంగం కుదేలౌతుంది.చెరువులు,మేజర్ కాలువలకింద వేసివున్న వరిపైర్లకు నీటికొరత ఏర్పడివుంది.తక్షణమే సోమశిల జలాలలను కావలి కాలువద్వారా చినక్రాక బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌ను నింపి పైర్లను కాపాడాలని లేని పక్షంలో నిరాహారదీక్షలు చేపడతామని మండల తెలుగుదేశం నేతలు హెచ్చరించారు.సోమవారం నేతలు రైతులతో కలసి చినక్రాక కావలి కాలువ లాకులవద్ద విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి కర్షకుల కడగండ్లను ఏకరువుపెట్టి,పాలకులు,అదికారుల తీరును ఎండకట్టారు.ఈసందర్బంగ టిడిపి మండల అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి రైతుల దీనస్తితిని గూర్చి విచారం వక్తంచేశాడు.కావలి కాలువకింద చివరి ఆయకట్టు వరకు ఒక్క ఎకరాకూడా బొందుపోనివ్వమని ఐఎబి సమావేశంలో ఉన్నతాదికారులు ప్రకటించారని కాని నేటివరకు ఆదిశగ అడుగులు వేయలేదని విచారం వ్యక్తంచేశారు.నీటికేటాయింపుల ప్రకటనలలోనే అదికారుల తేడాచూపిస్తు కర్షకులను గందరగోళానికి గురిచేస్తున్నారని పెదవివిరిచారు.పేరుకు500క్యూసెక్కులు విడుదల చేశామని చిప్పి ఆశచూపి కేవలం నాలుగురోజులే ఇచ్చి అనంతరం తగ్గించారని అన్నారు.ప్రస్తుతం వారుచెప్పినట్లే 350క్యూసెక్కులు అనుకున్నా జలాలు వెంకటేశ్వరపురం మేజర్‌కు 200పోతూన్నాయని మిగిలిన నీరు హనుమకొండపాళెం,సోమవరప్పాడు మేజర్లు.కావలి కాలువ పొదవున్నా వున్న మోటార్లకు పోను సిబిఆర్‌కు వచ్చేసరికి పట్టుమని పది క్యూసెక్కులు కూడా చేరడంలేదని తెలిపారు.ఈనీటితో ఎలా పండించు కోవాలి,పెట్టిన పెట్టుబడి ఎలా దక్కించుకోవాలి ఇది సాధ్యమేనా అని మధు రెడ్డి ప్రశ్నించారు.ఒక్క ఎకరాకూడా ఎండనివ్వమని ప్రకటనలు గుప్పించిన నాయకులు ఏమని సమాదానం చెబుతారని అన్నారు.ఇ ప్పటికైనా మించిపోయిందిలేదు మీరు మరోసారి కూలంకషంగ చర్చించుకొని పకడ్బంది పదకంతో నీటిని సిబిఆర్‌కు విడుదలచేసి జలదంకి మండలంలోనిచెరువులు,కాలువలకు నీరువచ్చేలా చేసి రైతులను కాపాడాలని అలాకాని ఎడల ఈనెల 8నుంచి బ్యాలన్సింగ్ రాజర్వాయర్ వద్ద మండల రైతులతో నిరాహారదీక్షలు చేపట్టేదానికి కూడా వెనుకాడమని ప్రకటించారు.రైతునాయకుడు కరియావులఅప్పల నాయుడు మాట్లాడుతు వర్షంపడకముందు సోమశిలలో 29 టిఎంసిలు నీరువుంటే,వర్షం అనంతరం నీటిమట్టం 37టిఎంసిలకు చేరుకుందని గుర్తుచేశారు.అనంతరం సోమశిల ఇఇ కావలి కాలువకు నాలుగువందల క్యూసెక్కుల వంతున క్రమంతప్పక విడుదలచేసి నీరందిస్తామని ప్రకటించారని అన్నారు.అయితేఅదికారులు జనవరి 26వరకుకూడా అదిశగ ముందడుగ వేయకపోగా రోజురోజుకు పొంతనలేని ప్రకటనలతో కాలంవెల్లబుచ్చారని విచారం వక్తంచేశాడు.దీంతో కంగారుపడి కమ్మవారిపాళెం సర్పంచ్ వైసిపినేత అయినటువంటి తమ్మినేని సతీష్‌బాబు,తాను,కొంతమంది రైతులముకలసి ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి,కావలి ఎం.ఎల్.ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలను కలసిసరిస్తితిని వివరించామని చెప్పారు.ఆసందర్బంలో వారు జనవరి 26న మినిస్టర్‌ను కలుద్దామని చెప్పడంతో జలదంకి మండల వై.సి.పి కన్వీంర్‌పాలవల్లి మాలకొండారెడ్డి,సొసైటి చైర్మన్ రవిరెడ్డితో కలసి మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి నివాసానికి వెళ్ళామని వివరించారు.జిల్లాకలెక్టర్,మినిస్టర్ సోమశిల ఉన్నతాదికారులు కలసి చర్చించుకొని మరుసటి రోజునుంచే కావలి కాలువకు 600క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేసి ఆయకట్టు పరిదిలోని సెంటు భూమికూడా ఎండనివ్వమని హామీ ఇచ్చారని తెలిపాడు.తీరా జనవరి 29న 500క్యూసెక్కులు విడుదల చేశారని అయితే ఎస్‌విపియం మేజర్ వద్దకు వచ్చేసరికి 350 క్యూసెక్కుల అయ్యాయని తెలిపాడు.అదిదాటుకొని చినక్రాక బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు వచ్చేసిరికి నీరు 60క్యూసెక్కుల వంతున నాలుగురోజులు పారాయని అనంతరం అదికూడా కుదించడంతో ప్రస్తుతం పది క్యూసెక్కుల వంతునపారుతున్నాయని పెదవివిరిచాడు.ఈవిదంగ కుదింపులతో జలదంకి మండలాన్ని సస్యశ్యామలం చేస్తారా అని అప్పలయ్య నాయుడు అదికారులను ప్రశ్నించాడు.ఇది రైతులను వంచించడం కాదా అని కంటతడిపెట్టాడు.కలెక్టర్‌గారు కనికరించండి రైతుల దీని స్తితిని ఒక్కసారి ఆలోచించండి పైర్లు ఎండితే కోట్లాదిరూపాయలు రైతాంగ నష్టపోతారు,రైతు కంటతడి పెడితే అది మంచిదికాదు దండంపెట్టి వేడుకుంటున్నాం అంతామీమీదనే ఆదారపడి వుందని చెబుతున్నారు కావున కనికరించి నీటి విడుదలకు చర్చలు తీసుకొని ఆదుకోవాలని విజ్ఞప్తిచేశాడు.ఈసమావేశంలో టిడిపి నేతలు పూనూరు భాస్కర్‌రెడ్డి,మందపల్లి మాల్యాద్రి,కంచర్ల వినోద్‌నాయుడు,పచ్చా పెంచల్‌నాయుడు,మాదిరెడ్డి సుబ్బారెడ్డి,మట్టెపు కొండలు తదితర నాయకులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష విజయవంతం చేయాలి



**కోవూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష-2 కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా వైద్య ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో పి. రామాంజనేయులు అన్నారు. సోమవారం కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించనున్న జగనన్న సురక్ష-2పై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ అహ్మద్, ఈవోపీఆర్డీ నాగూర్‌వలి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## కోవూరు తహసీల్దార్‌గా విజయశ్రీ



**కోవూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** కోవూరు తహసీల్దార్‌గా అమరావతి నుంచి వచ్చిన జె. విజయశ్రీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కోవూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎం. పద్మజ గుంటూరుకు బదిలీ అయిన విషయం విధితమే. ఈ మేరకు సోమవారం తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయశ్రీని తహసీల్దార్ కార్యాలయ అధికార సిబ్బంది ఆహ్వానించి బొకే, స్వీట్లతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, ఏఎస్‌వో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సుధా, వీఆర్‌వో నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

## జగనన్న కాలనీ ఇళ్లకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ



**కోవూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** కోవూరు మండ లం లో జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను ప్రారంభిం చిన లబ్దిదారులకు సంబంధిత గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సంబంధిత సచివాలయ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, డిజిటల్ అసిస్టెంట్ పర్య వేక్షణలో కొనసాగుతుంది. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అం తా పూర్తిగా ఉచితంగానే చేస్తున్నారు. త్వరలోనే రిజిస్ట్రే షన్ పత్రాలను లబ్దిదారులకు అందజేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని కోవూరు, పడుగుపాడు, ఇనమడుగు, పోతిరెడ్డిపాళెం, వేగూరు సచివాలయ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.

## పదిలో నూరుశాతం ఫలితాలు రావాలి

**కోవూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** రానున్న పదవ తరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితలే ధ్యేయంగా విద్యార్థినులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో పదవ తరగతి విద్యార్థులతో ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య ప్రత్యేకంగా సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థి దశలో అత్యంత కీలకమన్నారు. ఈ దశలోనే ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ట్యూటర్లు కూడా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సంక్షేమాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు పద్మ, సుప్రజ, తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగాంధ్రాగా మార్చేసిన జగన్



**నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగాంధ్రాగా మార్చేశాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ఆరోపించాడు. సోమవారం నగరంలోని 52వ డివిజనులోని రైలువీధిలో బా బుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో అజీజ్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా అబ్దుల్అ జీజ్ మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా జగన్ కొత్తడ్రా మాకు తెరతీశాడని, ఆయన వదిలింది మెగా డిఎస్సీ కాదని, దగా డిఎస్సీ అన్నాడు. రాష్ట్రంలో 50వేల పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 6వేల పోస్టులకి నోటిఫికేషన్‌ని విడుదల చేసి మోరోసారి మోసానికి వడికట్టాడని ఆరోపించాడు. దేశవ్యాప్తంగా 11శాతం మం ది నిరుద్యోగులు ఉంటే జగన్ నిర్వాకంతో ఏపీలో 24శాతం ఉన్నారని, ఉద్యోగాలు ఉపాధి కల్పించలేని జగన్ చేతకానితనంతో 1745మంది బలవన్మరణాలకు పాల్పడ్డారన్నాడు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టు బడ్డా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉండట జగన్ అరాచకపాలనకు నిదర్శనమన్నాడు. అధికార పార్టీ కనుసన్నల్లో గంజాయి స్మగ్లింగ్ జరుగుతోందని విమర్శించాడు. విద్యార్థులు జీవితాలతో జగన్ ఆడుకుంటు న్నాడని, ఆయన సభకోసం విద్యార్థుల పరీక్షలు వాయిదా వేయడం దారుణమన్నాడు. జనాలను తరలించేం దుకు బస్సులు కవాలన్నా ఉద్దేశ్యంతో పరీక్ష వాయిదా వేయడం విద్యావ్యవస్థలో ప్రమాద ఘంటికలు మోగించడమేనని, సభకోసం లక్షలమంది విద్యార్థుల పరీక్షల వాయిదా వేయకూడదని ఈ ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్‌కి తెలియదాని ఆయన ప్రశ్నించాడు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్, యశ్రబ్, అఫ్జల్, షాహీనా, గయాజ్, రజాక్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగం తహసిల్దారుగా రమాదేవి



**సంగం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** సంగం తహసిల్దారుగా బి . రమాదేవి బాద్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ వున్న తహసిల్దారు నాగరాజు బదలీ కావడంతో ఆయన స్దానంలో రమాదేవి బాద్యతలు స్వీకరించారు.ఈ సందర్బంగా సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు.

## టిడిపి ఇన్‌చార్జ్ నియామకంతో సంబరాలతో కావ్య నివాసం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కావ్య కృష్ణారెడ్డిని నియమించడంతో సోమవారం ఆయన నివాస ప్రాంతం సంబరాలతో హోరెత్తింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కావ్య అభిమానులు వివిధ ప్రాంతాల నుంచి వాహనాలలో ముసునూరులోని ఆయన నివాసానికి పోటీ లుపడుతూ పెద్దఎత్తున తరలివచ్చారు. బాణాసంచా శబ్దాల మధ్య కావ్య కృష్ణారెడ్డి కేక్‌ను కట్ చేశారు. టిడిపి శ్రేణుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. గజమాలలతో కావ్యను ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. దోపిడీలకు, అరాచకాలకు, అక్రమాలకు నిలయంగా కావలి నియోజకవర్గం మారిపోయిందన్నారు. దొంగే దొంగ...దొంగ అన్న చందంగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వ్యవహరించడం హాస్యాస్పదంగా వుందన్నారు. ప్రశాంత వాతావరణంగా అలరారుతున్న కావలిని కక్షలు, కార్పణ్యాలు, అక్రమాలకు వేదికగా ఎమ్మెల్యే భ్రష్టుపట్టించారని కావ్య దుయ్యబట్టారు. కావలి నియోజకవర్గంలో టిడిపి శ్రేణులకు ఏ కష్టం వచ్చినా ఎదుర్కొని ఆదుకుంటామని తెలిపారు. టిడిపి నాయకులు,కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు.

## కడిగిన ముత్యం కాకాణి



**మనుబోలు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వడం పట్ల మండల వైకాపా నేతలు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన మనుబోలు సచివాలయం-2 వద్ద సోమవారం ఉదయం వైకాపా నాయకులు మీడియాతో మాట్లాడారు. మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీబీఐ క్లీన్ చిట్‌తో మచ్చలేని నాయకుడిగా గోవర్ధన్‌రెడ్డి ఈ ఫైళ్ళ కేసులో నుంచి బయటపడ్డారని, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఇలాంటి నాయకుడు ఎక్కడా లేడని కితాబునిచ్చారు. తెలుగుదేశం నాయకులు చంద్రబాబు నాయుడు, లోకేష్, సోమిరెడ్డి కోర్టు దొంగ అని ఆరోపణలు చేయడం, ఇప్పుడు సీబీఐ క్లీన్ చిట్‌తో ఏం మాట్లాడుతారని నిలదీశారు. మీపై ఉన్న కేసులపైనా, ఆరోపణల పైనా సీబీఐ వేయించుకునే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. మీ మీద వచ్చిన ఆరోపణలు మరిచిపోయి మా నాయకుడిని దుమ్మెత్తి పోయడం సబబా అని ప్రశ్నించారు. మా నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి 24 గంటలు ప్రజల్లో ఉంటారని, ప్రజల్లో ఆయనకు ఉన్న మంచితనం చూసి ఓర్వ లేక ఇలా ఆరోపణలు చేయడం తగదన్నారు. మీలో చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని హరగోపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోవాలని హరగోపాల్‌రెడ్డి హితవు చెప్పారు. ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తమ నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మేము ముందే చెప్పినట్లుగానే జరిగిందని, సీబీఐ 82 మంది సాక్షులను విచారించి క్లీన్ చీట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడు, లోకేష్, సోమిరెడ్డి తమ నేతలపై చేసిన ఆరోపణలు సీబీఐ బదులిచ్చిందని అన్నారు. ధైర్యం, దమ్ము ఉంటే మీపై ఉన్న కేసులపై సీబీఐ వేయించుకోగలరా అని సవాల్ విసిరారు. రాబోవు ఎన్నికల్లో మళ్ళీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంత్రి అవుతారని జోష్యం చెప్పారు. నెట్‌క్యాప్ డైరక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ మా నాయకుడు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నిర్ధోషిగా బయటపడినందుకు గర్విస్తున్నామని, మా నాయకుడిపై ఉన్న మచ్చను సీబీఐ తీసేసిందని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన జిల్లా పార్టీ అధ్యక్షులుగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థులను గెలుపించుకున్న మా నాయకుడు మామూలు వ్యక్తి కాదని ఆయన కొనియాడారు. రాజకీయ విలువలకు తిలోదకాలు ఇచ్చే ఆరోపణలు చేయవద్దని హితవు పలికారు. 2024ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం గెలిచి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి కాకాణి గెలుపొందుతారని, కుట్రలు కుతంత్రాలు మానుకోవాలని దాసరి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బొమ్మిరెడ్డి మధురెడ్డి, మనిమాల సాయిమోహన్‌రెడ్డి, అనుమాల ప్రభాకర్‌రెడ్డి, కుదుముల వెంకటరమణయ్య గౌడ్, దాసరి మహేంద్ర వర్మ, చలగల దయాకర్, చల్లా నవకోటి, కావేటి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్‌ను కలిసిన కమీషనర్



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ నూతన కమీషనర్‌గా వచ్చిన రమణబాబు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీని మర్యాదపూర్వకంగా కలిశారు. నగరపాలక పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని చైర్‌పర్సన్ సూచించారు.

## నన్ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి



**నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నుంచి ఈసారి రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా పోటీచేస్తున్నానని, మరోసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. సోమవారం నగరంలోని 36వ డివిజను శాంతినగర్ నుండి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి లక్షమందితో మాటామంది, ఒక్కడే ఒంటరిగా కార్యక్రమాన్ని పున:ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన రోడ్లపై వెళుతున్న ప్రతిఒక్కరిని పలకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటువేసి చంద్రబాబుని సీఎం చేయాలని, అలాగే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరాడు.

## టిడిపి కావలి పట్టణ అధ్యక్షులుగా గుత్తికొండ కిషోర్‌బాబు



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులుగా గుత్తికొండ కిషోర్‌బాబును నియమిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెయ్యానాయుడు ప్రకటించారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో గుత్తికొండను టిడిపి శ్రేణులు దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి సహకారంతో పార్టీని విజయపథం వైపు నడిపిస్తానని గుత్తికొండ తెలిపారు.

## డాక్టర్ రామస్వామి వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్స

**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో డాక్టర్ రామస్వామి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. సోమవారం ఈ అరుదైన శస్త్ర చికిత్సకు సంబంధించి డాక్టర్ రామస్వామి వివరించారు. ఒక మహిళకు మూడు సంవత్సరాల నుంచి కుడి మోకాలు నొప్పితో బాధపడుతూ తన దగ్గరకు వచ్చిందన్నారు. ఆమెకు ఎంఆర్ స్కానింగ్ తీసి మోకాలులో కణితి వుందని నిర్ధారించడం జరిగిందన్నారు. దీనిని 'రికరేంట్ జెయింట్ సెల్ హ్యూమర్ ' వ్యాధి అన్నారు. దీనికి ఆపరేషన్ చేసి తీసివేయాలని చెప్పడం జరిగిందన్నారు. ఈ నెల 4వ తేది ఆమెకు ఆపరేషన్ చేసి కణితిని తీసివేశామన్నారు. మోకాళ్ళ మార్పిడి ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా వుందన్నారు. ఈ మహిళ మోకాళ్ళ నొప్పి నుంచి విముక్తి పొందడంతో ఆమె బంధువులు డాక్టర్ రామస్వామిని ప్రశంసించారు.

## సిటిజన్స్ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్లకు మీటింగ్

**ఉలవపాడు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త** మండలంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ సిటిజన్స్ నెలవారి మీటింగ్ సోమవారం నఇర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కారుమంచి పెనుకొండయ్య, అధ్యక్షులు దామచర్ల సుబ్బారావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆవుల నరసింహారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గారు ఇచ్చిన ఎన్నో కుటుంబాలకు ఆదర్శంగా నిలిచిన పార్టీ, రాబోయే 2024లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మర్రిబోయిన వెంకయ్య, మెత్తళ్లప్రసాద్, రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో విజయం సాధించేలా అందరూ సైకిల్ గుర్తుకే ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, లోకేష్‌బాబు నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. 100సీనియర్స్‌కు భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## కోవూరు సిఐని సన్మానించిన ఇంటర్ నేషనల్ హ్యూమన్‌రైట్స్



**కోవూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** కోవూరు సిఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన టి.వి శ్రీనివాసరావుని సోమవారం ఇంటర్‌నేషనల్ హ్యూమన్‌రైట్స్ ప్రతినిదులు కలిసి శాలువాల ,బొక్కేతో సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు డి.మాల్యాద్రి, యు.జగన్‌మోహన్, రమణ, సురేష్, మహేష్, వికేష్ తదితరులున్నారు.

## అనంతసాగరం మండల తహసిల్దార్‌గా నర్శింహారావ్



అనంతసాగరం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త : అనంతసాగరం మండల తహసిల్దార్‌గా నరి ్శంహారావ్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈయన చీరాల్లో విధులు నిర్వహిస్తు అనంతసాగరం మండలానికి బదిలీ అయ్యారు. తహసిల్దార్‌ను గ్రామ రెవెన్యూ అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు.

## కావలి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె.నగేష్



కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త కావలి తహశీల్దార్‌గా కె.నగేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా ఈపూరు నుంచి కావలికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న మాధవరెడ్డిని తోటపల్లిగూడూరు తహశీల్దార్‌గా బదిలీ చేశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ కె.నగేష్ ఆర్డీవో శీనానాయక్‌ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# ఇందుకూరుపేట సహకార బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపిస్తా



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** ఇందుకూరుపేట సహకార బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించి రైతులకు అన్ని విధాల సహాయపడతానని బ్యాంకును లాభాల బాటలో నడిపి మంచి పేరు తీసు కొస్తానని నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గుణపాటి సురేష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇందుకూ రుపేట సహకార బ్యాంకు ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో సురేష్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని వేబ్రిడ్జి ఏర్పాటు చేస్తానని అదే విధంగా షాపింగ్ మాల్ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. దివంగత గుణపాటి రామ చంద్రారెడ్డి ఆశయ సాధన మేరకు బ్యాంకు అభివృద్ధికి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమా ర్‌రెడ్డి, బ్యాంకు డైరక్టర్లు, అధికారులు ఇతర సలహాలతో రాజకీయాలకతీతంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో బ్యాంకు డైరక్టర్ల సంఘం వెంకయ్య కృష్ణ ప్రసాద్‌తో పాటు హనుమంతునాయుడు, రామచంద్రనాయుడు, రాపూరు సర్పంచ్ వెంకట శేషయ్య, వాసు తుమ్మతాటి రమేష్ అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి పోవడం ఖాయం



**కోవూరు, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని అన్ని విధాల సర్వనాశనం చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి రానున్న ఎన్నికల్లో ఇంటికి పోవడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. కోవూరు మండలం గుమ్మల దిబ్బ పంచాయతీ గుమ్మలదిబ్బ గ్రామంలో సోమవారం ప్రతి అడుగు ప్రజల కోసంలో భాగంగా ప్రజలకు బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించే కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరులో గ్రాఫిక్స్‌లో అభివృద్ధి తప్ప వాస్తవ రూపంలో లేదన్నారు. పర్సంటేజ్‌ల కోసమే పనులు చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. మూడు రాజధానుల పేరిట ప్రాంత ప్రజలను ఈ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందన్నారు. ఎన్నికలు వస్తున్నాయని హడావుడిగా శిలా ఫలకాలు వేయడమే తప్ప కోవూరు ఎమ్మెల్యే చేసిందేమి లేదని పేర్కొన్నారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని అప్పటి పాదయాత్రలో ఇప్పటి ముఖ్యమంత్రి చెప్పినా అది నెరవేరలేదన్నారు. రానున్నది ప్రజా ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయ నపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నేతలు మల్లికార్జున్‌రెడ్డి, ఉయ్యూరు వేణు, నాటకరాణి వెంకట్, వెంకటరమణమ్మ, హరిబాబు, బాల రవి, దాసరి మురళి, శ్రీకర్‌రెడ్డి, జహంగీర్, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, చిన్నయ్య, రమేష్, తదితరులు

# పేదల బిడ్డలకు కార్పొరేట్ విద్యనదిస్తా

**నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం** నిరుపేద బిడ్డలకు కార్పొరేట్ విద్యను అందించి వారిని ఉన్నత స్థానానికి తీసుకువెళతానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నాడు. సోమవారం నగరంలోని 6, 48వ డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నా డు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మాటల మనిషిని కాదన్నాడు. చిన్నచిన్న కూలీపనులు చేసుకునే వారి పిల్లలు సైతం ఉన్నతమైన స్థాయిలో ఉండాలనేదే చంద్రబాబు ఆలోచనన్నాడు. పేదలు పిల్లల్ని చదివిస్తేనే కుటుంబ ఆర్ధిక పరిస్థితులు బాగుపడి ఉన్నతమంగా ఉంటారన్నాడు. 15 నుంచి 25ఏళ్ళ వయస్సు కలిగిన పిల్లలు ఎక్కువశాతం సెంట్రింగ్, కార్పెంటర్, పెంయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. 2014-19లో పేదల పిల్లలకోసం వీఆర్ కాలేజీలో కార్పొరే షన్ తరపున జూనియర్ కాలేజీని ఏర్పాటుచేశానన్నాడు. ఆకాలేజీలో చదివిన విద్యార్థులు నేడు ఐఐటీ, ఎన్ఐటీలాంటి ఉన్నతమైన చదువులు అభ్యసిస్తున్నారన్నాడు. మున్సిపల్ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాల తరహాలో టీడీపీ అధికారంలోకి తయారు చేస్తానని ఆయన అన్నాడు.



# బిజెపి కావలి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ కావలి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం హోటల్ నమస్కార్ కాన్ఫరెన్స్ హాలులో అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం అధ్యక్షతన జరిగింది. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలను చర్చించారు. ఎన్నికల సమయంలో నిర్వర్తించాల్సిన బాధ్యతలను కేటాయించారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల పర్యటనలకు కమిటీలను నిర్ణయించారు. అసెంబ్లీ పరిధిలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కార్యకర్తలు సంసిద్ధంగా వుండాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జోనల్ ఇన్‌చార్జ్ సన్నపురెడ్డి దయాకర్‌రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర సహ కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, నెల్లూరు పార్లమెంటు ఇన్‌చార్జ్ వెంకయ్యనాయుడు, బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, నాయకులు పరుసు వెంకటేశ్వర్లు, వింతా రంగారెడ్డి, బచ్చు లక్ష్మీప్రసన్న, పూనూరు మాధవిరెడ్డి, నూకసాని శ్రీనివాసులు, మామిడి వెంకటేశ్వర్లు, తాళ్ళూరు నవీన్‌కుమార్, జిల్లా, మండల పదాధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, సక్రమంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అమలు చేయండి అని ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత ప్రధాని నరేంద్రమోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారని ,భారతీయ జనతాపార్టీ, ఓబీసీ మోర్చా నెల్లూరు జిల్లా తరుపున సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరిగింది. 18రకాల చేతివృత్తుల సాంప్రదాయ వృత్తులు హక్త కళాకారుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విశ్వకర్మ యోజన ఉంది అని 60శాతం ప్రజలు అభ్యున్నతిలో భాగస్వామ్యం చేసే గొప్ప పథకం ఇది అని ఇటువంటి గొప్ప సంక్షేమం అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్‌లో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యకసిరి ఫణిరాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చాజోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరికుమార్ గౌడ్, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జడ్పీ సీఈఓని కలిసిన జడ్పీ పరిషత్ యూనిట్ నేతలు

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ యూనిట్ నేతలు నూతన జడ్పీ సీఈఓ కె.కన్నమనాయుడిని పరిషత్‌యూనిట్ నేతలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిషత్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు అయిన శ్రీమతి ఏ.శైలజ, ఎల్.పెంచలయ్య, పరిషత్‌కార్యవర్గ సభ్యులు సుమలత, షాకీర్‌అహ్మద్, పావని, శేఖర్, రమేష్‌బాబు, అనీల్, ప్రసాద్, సిరాజ్, రమేష్‌కుమార్, జడ్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కనీస వేతనం పదివేల రూపాయాలు ఇవ్వాలి

**బుచ్చి ఫిబ్రవరి 5ప్రభాతవార్త :** మద్యహ్న బోజన కార్మికులకు కనీస వేతనం పది వేల రూపాయాలు ఇవ్వాలని సిఐటియు ఆద్వర్యంలో సోమవారం కార్మికులు ఎంఇఒకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా తాను అధికారంలోకి వస్తే మద్యహ్న బోజన పదకంలో పనిచేస్తున్న కార్మికులకు పది వేల రూపాయాలు ఇస్తానని హామి ఇచ్చారని ఆ హామి నెరవేర్చాలని కోరారు. రాగిజావ ఖర్చులు చెల్లించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మిడ్‌డే మీల్స్ మండల కార్యదర్శి అన్నపూర్ణమ్మ, భాగ్యలక్ష్మి, నిర్మల, సుభాషిణి, వెంకటరమణమ్మ, సుశీలమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గోన్నారు.

